క్లుప్తంగా

లక్ష్మంపల్లిలో గంధం వేడుకలు

పెద్దవడుగూరు: మండలంలోని లక్ష్మంపల్లిలో సోమవారం పక్కీరప్ప స్వామి ఉరుసులో భాగంగా గంధం వేడుకలను ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే గ్రామంలోని పురవీధుల గుండా స్వామి వారిని గుర్రంపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఉరుసు ముగుస్తుందని గ్రామస్తులు తెలిపారు. సాయంత్రం చక్కెర చదివింపుల కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు.

ఘనంగా 'పోషణ పక్షోత్సవం'



పోషణ పక్షోత్సవాల కార్యక్రమ దృశ్యం

పామిడి: పామిడిలో సోమవారం గుత్తి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక మంజు టాకీస్, ఆర్టీసీ బసాడ్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు జయంతి, షెకున్‌బీ పోషణ పక్షోత్సవాల కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు బియ్యం కోటా వర్తింపు

సాక్షి ఎఫెక్ట్..

పామిడి: మండలంలోని ఎఫ్‌పీ షాపులకు అదనపు బియ్యం కోటా పెంచామని తహసీల్దార్ ఎస్ శ్రీధరమూర్తి సోమవారం తెలిపారు. 'పేదల ఆకలి మంటలు' అంటూ గత గురువారం సాక్షిలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. అందులో భాగంగా మండలంలోని 29 ఎఫ్‌పీ షాపులకు 210.28 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందుకు అధికారులు, సాక్షి పత్రికకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా కల్యాణోత్సవం



సీతారాముల కల్యాణోత్సవ దృశ్యం

తాడిపత్రి రూరల్: పట్టణంలోని ఏటిగడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం సీతారామస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను పట్టు వస్త్రాలతో ముస్తాబు చేసిన అర్చకులు బంగారు ఆభరణాలతో విశేషంగా అలంకరించి పెళ్లి మండపానికి తీసుకువచ్చారు. వేద మంత్రాల నడుమ సీతారాముల కల్యాణోత్సవం రంగరంగ వైభవంగా సాగింది. కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు రాత్రి సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామివార్లకు టెంకాయలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


మజ్జిగ కేంద్రం ప్రారంభం

గుత్తి: పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద సోమవారం మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే కొత్తూరులోని అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు పెద్దన్న, సాలప్ప, ఆంజనేయులు, సురేష్, దత్తు, రాజేష్, సుధాకర్ బాబు, బెల్లం శీనా, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి నేలకొరిగిన పంటలు

పెద్దవడుగూరు: అకాల వర్షాల కారణంగా పంట పొలాలు దెబ్బతింటున్నాయి. రూ.లక్షల్లో నష్టం వాటిల్లుతోందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిత్రచేడు, దిమ్మగుడి, క్రిష్టిపాడు, విరుపాపురం, కాశేపల్లి, పెద్దవడుగూరులోని గ్రామాల్లోని మామిడి తోటల్లో ఆదివారం అర్ధరాత్రి గాలివాన భీభత్సానికి పండ్లు నేలకు రాలుతున్నాయి. చిత్రచేడులో రైతు నాగేశ్వరకు చెందిన వరి పైరు చేతికి వచ్చే సమయంలో నేలవాలడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు తీవ్ర నష్టాల పాలువుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పంచ ముఖాలతో బుగ్గ రామలింగేశ్వరుడు



తాడిపత్రి రూరల్: స్థానిక బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారు పంచ ముఖాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అభిషేకాలు, అర్చనలు, పంచామృత సేవలు చేసిన అనంతరం విశేషంగా అలంకరించారు. ఆలయంలోని పార్వతీ మాతకు కుంకుమార్చనలు నిర్వహించారు. పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిరస్మరణీయుడు

తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ నేతలు, కులసంఘాల నాయకులు, అధికారులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ర్యాలీలు నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు.

- వాడవాడలా రాజ్యాంగ నిర్మాత జయంతి
- రాజకీయ పార్టీలు, కుల సంఘాల నేతల నివాళి







గుంతకల్లులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నైరుతిరెడ్డి, నాయకులు, తాడిపత్రిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రమేష్‌రెడ్డి. శింగనమలలో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తాడిపతి రూరల్/ యాడికి/ పెద్దవడుగూరు/ పెద్దపప్పూరు/శింగనమల/బుక్కరాయసముద్రం /గార్లదిన్నె: పట్టణంలో సోమవారం భారతరత్న బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానుల నడుమ కేక్ కట్ చేశారు. స్థానిక కార్యాలయంలో వైఎస్ విజయమ్మ సేవా సమితి నాయకులు సంపత్, నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ, పట్టణ అధ్యక్షులు రంగయ్య, చిరంజీవి, ఎమ్మార్పీసీఎస్ నాయకులు పుల్లయ్య, క్రిష్ణయ్య, రాజకుల్లాయప్ప,శివుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

- యాడికి మండలంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తూట్రాళ్లపల్లి సర్పంచు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు తలారి నాగేష్, కొట్టే వెంకటరామిరెడ్డి, శివయ్య, రామసుబ్బయ్య, లక్ష్మన్న, తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయ కుడు బొంబాయి రమేష్ నాయుడు, అగాపే వృద్ధాశ్రమ ఫౌండర్ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లయ్య, నరసింహులు, ఇన్నయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
- పెద్దవడుగూరు మండంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తుల కొండయ్య, నగేష్, రామాంజినేయులు, సుంకన్న, నాగరాజు, భూపతి, రంగస్వామి, డీటీ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.
- పెద్దపప్పూరు మండలంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకగ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, చింతా పురుషోత్తం, నెల్లూరు సింగప్ప, కొత్తపల్లి సర్పంచ్ లోక్నునారాయణ, జూటూరు రామాంజనేయులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.
- శింగనమలలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేపల్లి రామాంజినేయులు, నాయకులు జయంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నివాళులర్పించారు. సీపీఎం నియోజకవర్గ నాయకుడు భాస్కర్ , ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు రాచేపల్లి సూర్యప్రకాష్, తరిమెల గిరి, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.
- బుక్కరాయసముద్రం మండల ంలోని రేకులకుంటలో ఉన్న ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా స్థానం, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమలో రేకులకుంట పరిశోధనా స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయ శంకర్‌బాబు, రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి, శాస్త్రవేత్తలు మాధవి, హరిత, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.
- గార్లదిన్నె మండలంలో నిర్వహించిన అంబేడ్కర జయంతి వేడుకల్లో ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా, ఎంపీడీఓ యోగానందరెడ్డి, సర్పంచు సుబ్బమ్మ, సూర్యప్రకాశ్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ రవిరాజ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు కుళ్లాయప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు కదిరెప్ప, ఆదర్శ రైతు జయరాజ్, నాగరాజు, గోవిందు, ప్రతాప్ రెడ్డి, పుల్లన్న, వెంకటేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

గుంతకల్లుటౌన్/గుత్తి/గుత్తిరూరల్/పామిడి: అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలని నినదించారు. మెయిన్‌రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి నైరుతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నైరుతిరెడ్డి, పార్టీ ఎస్సీసెల్ నియోజకవర్గం అధ్యక్షుడు వీరేష్, నాయకులు బావన్న, దాసరి హరి మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అంబేడ్కర్ స్ఫూర్తితో బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి పాల్పడ్డారన్నారు. కానీ నేటి కూటమి పాలకులు మాత్రం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ హింసాత్మక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్‌సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో బీజేపీ, సీపీఎం, బీఎస్పీ, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు వేర్వేరుగా అంబేడ్కర్ జయంతి కార్యక్రం ఘనంగా నిర్వహించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

- గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో అంబేడ్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ విశాలాక్షి, పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు, మాజీ కన్వీనర్లు పీరా, గోవర్దన్ రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్ యాదవ్, పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సీవీ రంగారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్యయాదవ్, రంగస్వామి, కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైఎస్సార్ టీఎఫ్, ఏపీటీఎఫ్, ఎస్టీయూ నాయకులు దేశాయి నాగరాజు, లక్ష్మణ్, బాషా, శ్రీధర్ గౌడ్, కొలంబస్, చంద్ర, శివ శంకర్, బసవరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఎమ్మార్పీఎస్, జై భీమ్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, బీజేపీ, ముచ్చి మోచి సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.
- గుత్తి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఓబిలేసు, 13 సచివాలయాలల్లో ఉద్యోగులు, ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ రవినాయక్, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.
- పామిడిలో వైఎస్సార్‌సీపీ, కూటమి, వివిధ దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను పండుగలా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శ్రీధరమూర్తి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే స్థానిక అంబేడ్కర్ కాలనీలో ఆయన జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు వైఎస్సార్‌సీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో సీఐ వీ యుగంధర్, ఆయా పార్టీలు, సంఘాల నాయకులు, సాకే ఓబులేసు, మునగల రంగనాయకులు, చీమల నగేష్‌యాదవ్, గొర్ల సుంకన్న, సల్లావుద్దీన్, ఎంహెచ్ అనిల్‌కుమార్‌రెడ్డి, లాలెప్ప, ఎంసీ సుంకన్న, శివ, నారపరెడ్డి, ఉమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు: అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక డీఆర్ఎం కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధాకర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జీఆర్పీ ఎస్పీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్పీ రాహుల్ మీనా పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీఆర్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళర్పించారు.



గుంతకల్లులోని డీఆర్ఎం కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



గుంతకల్లులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రైల్వే ఎస్పీ రాహుల్ మీనా



యాడికి మండలంలోని రాయలచెరువులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పెద్దవడుగూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



పెద్దపప్పూరులో అంబేడ్కర్ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



పామిడిలో వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



గుత్తి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న తహసీల్దార్



గుత్తిలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



బీకేఎస్ మండలం రేకులకుంటలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న శాస్త్రవేత్తలు

ముగిసిన రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు



అలకంరణలో రంగనాథస్వామి, భక్తుల సమక్షంలో స్వామి వారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

తాడిపత్రి: ఆలూరు కోన రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల ఆఖరి రోజు సోమవారం స్వామి వారికి కోనలో తీర్థవాది, వసంతోత్సవం, చక్రస్నానం వంటి కార్యక్రమాలు అర్చకులు జరిపించారు. అనంతరం స్వామి వారికి పుష్పయాగ కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాత్రికి రంగనాథస్వామి వారు హంసవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

ఆలూరుకోనలో ఎస్పీ దంపతుల పూజలు

తాడిపత్రిటౌన్: మండలంలోని ఆలూరు కోనలో బ్రహోత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ జగదీష్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి స్థల పురాణం, ఆలయ విశిష్టత వివరించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మండలంలోని అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన యువకుడు ఖలీల్‌బాషా ఆత్మహత్యాయత్నం చేశాడు. పోలీసుల తెలిపిన మేరకు.. ఖలీల్‌బాషాకు హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానంటూ గుత్తి ఆర్ఎస్‌కు చెందిన ఓ వ్యక్తి మూడేళ్ల క్రితం రూ.3 లక్షలు తీసుకున్నాడు. అయితే ఉద్యోగం ఇప్పించలేదు. నగదు కూడా తిరిగి ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఖలీల్ బాషా సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగాడు. అపస్మారకస్థితిలో పడి ఉన్న ఖలీల్‌బాషాను గమనించిన కుటుంబసభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఆటో , ద్విచక్రవాహనం ఢీ.. ఒకరికి గాయాలు

పెద్దవడుగూరు: మండలంలోని విరుపాపురం బస్ షెల్టర్ సమీపంలో సోమవారం ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల మేరకు.. గుత్తికి చెందిన దస్తగిరి పని నిమిత్తం బైక్‌లో పెద్దవడుగూరుకు వచ్చి గుత్తికి వెళ్తుండగా.. గుత్తి నుంచి పామిడికి కలింగర కాయలతో వెళ్తున్న ఆటో ఢీ కొంది. ఘటనలో ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదంపై ఆరా తీశారు. క్షతగాత్రున్ని గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఏఎస్ఐ నారాయణనాయక్ తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ల విడుదల

గుంతకల్లు: అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ఎస్.అశ్వర్థ తెలిపారు. సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలకు సంబంధించి పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమానికి ఆయనతోపాటు పట్టణ సీఐలు మనోహర్, ఏపీ మస్తాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణ ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం జయంతి సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామాల్లో ప్రధాన కూడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలుగా ముందుకు రావాలని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు.సోమ వారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రైస్‌మిల్లు యజమానులతో సమావేశం నిర్వహి ంచారు. డీఎస్పీ మాట్లాడుతూ రైస్ మిల్లుల్లో ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో చోరీలు ఆరికట్టవచ్చన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు రైస్ మిల్లు యాజమాన్యం సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా, గార్లదిన్నె, కల్లూరు రైస్ మిల్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



మర్తాడులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు

గార్లదిన్నె: మండలంలోని మర్తాడు ఎస్సీ కాలనీ ప్రజల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహం సోమవారం అంబేడ్కర్ జయంతి రోజు ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు అంబేడ్కర్ విగ్రహానికి వివిధ రకాల పూలతో అలం కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నజలాలపురంలో వన భోజనాలు



పొలాల్లో వంట చేస్తున్న గ్రామస్తులు



సాయంత్రం గ్రామంలోకి వస్తున్న ప్రజలు

శింగనమల: మండలంలోని చిన్నజలాలపురం గ్రామంలో సోమవారం గ్రామస్తులు వన భోజనాలకు వెళ్లారు. ఉదయమే ప్రజలందరూ గ్రామం బయటకు వచ్చి పొలాల్లో చెట్ల కింద విడిది చేశారు. అక్కడే భోజనాలు చేసుకుని సాయంత్రం వరకూ ఉన్నారు. సాయంత్రం ప్రజలు గ్రామంలోకి వచ్చి దేవాలయాల్లో పూజలు నిర్వహించి, ఇళ్లకు వెళ్లారు. ఏటా శ్రీరామనవమి పండుగ తరువాత వనభోజనాలకు వెళ్లడం అనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు.